

ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీహరి రాజు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి19: ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీహరి రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్‌లో పనిచేసిన శ్రీహరిరాజు ఎల్లారెడ్డికి బదిలీపై వచ్చారు. ఎల్లారెడ్డిలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన జగ్జీవన్ నారాయణఖేడ్, మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సుదీర్ఘకాలంగా ఒకేచోట పనిచేసిన కమిషనర్లను ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీహరిరాజు ఎల్లారెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.



- భూమి కొలతల కోసం రైతుల దరఖాస్తులు
- జిల్లాలో 911 దరఖాస్తులు పెండింగ్
- దరఖాస్తులకు స్పందించని ప్రభుత్వ సర్వేయర్లు
- సెలవులు పెట్టి ప్రైవేట్ సర్వేకు వెళ్తున్నట్లు ఆరోపణలు
- చేయి తడిపితే కాని సర్వేకు రావడం లేదంటున్న రైతులు
- సర్వే కాక పల్లెల్లో పెరుగుతున్న భూ పంచాయతీలు

భూ సర్వేకు నిరీక్షణ!



కామారెడ్డి, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, వివాదాస్పద భూముల సర్వే చేయాలంటూ రైతులతోపాటు బాధితులు జిల్లా ల్యాండ్ అండ్ సర్వే శాఖకు దరఖాస్తులు చేసుకుంటున్నప్పటికీ భూములు కొలిచేందుకు సమయం లేదని ప్రభుత్వ భూములు కొలుస్తున్నామంటూ సర్వేయర్లు బాధితులకు చెబుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రజావాణిలో వ్యవసాయ భూముల పట్టాలతో పాటు వివాదస్పదంలో ఉన్న భూములను కొలిచేందుకు సర్వేయర్లు రావడం లేదంటూ బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం సర్వేయర్ల పనితీరుకు నిదర్శనం. సంబంధిత శాఖకు భూమి కొలతలకు సంబంధించి వందల్లో దరఖాస్తులు వస్తున్న సర్వేయర్‌లనుంచి స్పందన రావడం లేదంటూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూముల కొలతలు కాకపోవడంతో వివాదాలు కొలిక్కి రావడం లేదని దీంతో గ్రామాల్లో, పల్లెలో భూ పంచాయతీలు పెరిగిపోవడమేకాకుండా దాడులకు దారి తీస్తున్నాయని పలువురు బాధితులు ప్రజావాణిలో ఉన్నతాధికారులకు చెప్పుకురావడం, ఫిర్యాదుచేయడం గమనార్హం.

వెయ్యికి పైగా భూమి కొలతల కోసం దరఖాస్తులు

జిల్లాలో గడిచిన సంవత్సర కాలంలో భూమి కొలతలు, హద్దుల కోసం ల్యాండ్ అండ్ సర్వే శాఖకు 1023 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 112 పరిష్కరించారు. మిగతా 911 పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధికంగా సదాశివనగర్‌లో 126, రామారెడ్డిలో 113, మద్నూర్‌లో 81, తాడ్వాయిలో 49, రాజంపేటలో 48, లింగంపేటలో 76, దోమకొండలో 51 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. దరఖాస్తులు చేసి నెలలు గడుస్తున్నా భూమి కొలతలు చేయడం లేదని పలువురు రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారు. ప్రతీ వారం రెవెన్యూశాఖకు సంబంధించి 50కిపైగా దరఖాస్తులు వస్తే ఇందులో 15వరకు భూమి కొలతలవే ఉంటున్నాయి. పలుకుబడి ఉన్న రియల్ ఎస్టేట్ భూములకు సంబంధించిన అప్లికేషన్‌లను మాత్రమే సంబంధిత శాఖ సర్వేయర్లు త్వరగా పరిష్కారిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో 24 మండలాలకు 12మంది సర్వేయర్లు ఉన్నారు. ఇందులో కొందరు వివిధ కారణాలతో సెలవులలో ఉంటున్నారు. ఏడుగురు మాత్రమే పనిచేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రైవేట్ సర్వేలకే మొగ్గు

జిల్లాలోని కొంతమంది ప్రభుత్వ సర్వేయర్లు రోజుల కొద్ది వివిధ కారణాలతో సెలవులు పెట్టి ప్రైవేట్ సర్వేయర్లుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి సర్వే చేయడం కంటే సెలవుల్లో ఉంటే ప్రైవేట్ సర్వేయర్లుగా మారి మరికొందరు సర్వేయర్‌లను వెంట పెట్టుకుని భూముల కొలతలు చేస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది పోటీ పరీక్షల పేరుతో సెలవుల్లో ఉండగా మరికొంతమంది అనారోగ్య కారణాలు చెబుతూ సెలవులు పెడుతున్నారు. చాలా మండలాల్లో ప్రభుత్వ పరంగా వచ్చే దరఖాస్తుల పరిశీలన కంటే ప్రైవేట్ సర్వే చేస్తు లక్ష రూపాయలు దండుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

వాస్తవానికైతే సర్వేయర్‌ల కొరత ఉన్న కొద్దిపాటి మంది సెలవుల్లోకి ఎందుకు వెళ్లారనే దానిపై ఉన్నత అధికారులు ఆరా తీయాలి కాని ఆ వైపుగా ఎవరు చర్యలు తీసుకోవడం లేదు. ధరణి వెబ్‌సైట్ వచ్చాక భూ వివాదాలు పెరిగాయి. వీటిని పరిష్కారించడం కోసం రైతులు దరఖాస్తులు చేసుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారు. భూముల సర్వే టీపాన్ ద్వారా నిర్వహిస్తే సమగ్రంగా సర్వే పూర్తయి రైతుల మధ్య వివాదాలు తగ్గుతాయి. అలా కాకుండా ఇష్టానుసారంగా సర్వేచేస్తు అడ్డగోలుగా హద్దురాలు పాతి రైతుల మధ్య ఘర్షణలకు కారణమవుతున్నారు.

అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధిత రైతులు

తమ వ్యవసాయ భూములకు సర్వేచేసి హద్దులు చూపి వివాదాలు తొలగించాలంటూ బాధిత రైతులు ల్యాండ్ సర్వే శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటున్న సర్వేయర్ల నుంచి స్పందన రావడం లేదని దీంతో నెలల తరబడి అధికారుల చుట్టు తిరగాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు పెట్టిన నెలరోజుల్లో సంబంధిత రైతుతో పాటు కొలతలు వేసే భూమి చుట్టు ఉన్న రైతులకు నోటీసులు జారీచేయాలి. నోటిసుల్లో పేర్కొన్న తేదీ ప్రకారం మండల సర్వేయర్ లేదా డివిజన్ ఇన్స్‌పెక్టర్ వెళ్లి కొలతలు వేసి సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించి హద్దులు చూపాలి. కానీ నెలల తరబడి అధికారుల చుట్టు తిరుగుతున్న సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు పట్టించుకోవడం లేదని పైసలు ఇస్తే గాని సర్వేకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఆయా శాఖల అధికారులు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19: ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు చేర్పులు,పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లు, రిటర్నింగ్ అధికారులతో సీఈవో సమీక్ష జరిపారు.పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8 దరఖాస్తులను రోజువారిగా పరిశీలిస్తూ తక్షణమే పరిష్కరించేలా పర్యవేక్షణ జరపాలని తెలిపారు. వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు నిర్ధిష్ట గడువులోపు గుర్తింపు కార్డులు చేరేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ ఓటర్ ఐటిని హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చుననే విషయాన్ని ఓటర్లకు తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఈవో సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఆర్‌డీఓ రంగనాథ్, సహాయ ఈఆర్‌వోలు, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్‌కుమార్, అనిల్ కుమార్, రవీందర్, పాల్గొన్నారు.



జై శివాజీ

'జై శివాజీ' నినాదం జిల్లావ్యాప్తంగా హోరెత్తింది. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు ప్రతినిధులు, యువకులు ఛత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పలు మండలాల్లో ప్రధాన వీధుల గుండా శోభాయాత్రలను నిర్వహించారు.

ప్రజావాణికి 65 ఫిర్యాదులు

- వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ చంద్రమోహన్




ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి19: ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధానసమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 65 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి 10 వినతులు రాగా, రెవెన్యూశాఖకు సంబంధించి 27, పోలీసు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఐదు ఫిర్యాదులు చొప్పున, ఉపాధి శాఖకు 6, మున్సిపల్, ఆర్టీసీ, డీఆర్‌డీవోఏ విభాగాలకు సంబంధించి రెండుచొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, లీడ్ బ్యాంక్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమానికి సంబంధించి ఒక్కొక్క వినతులు వచ్చాయని వెల్లడించారు. వాటిని సంబంధిత శాఖలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకోరుతూ జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చివస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన వినతులపై సానుకులంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జిలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, తీసుకున్న చర్యలపై ఫిర్యాదుదారులకు సమాచారమిచ్చి ప్రజావాణి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్,డీఆర్‌డీఓ పద్మజారాణి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, సూపరిటెండేంట్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



- బోరుబావిలో కొత్త పైపులను దింపుతున్న దృశ్యం



ఎండుతున్న పంటలు ఆవిరవుతున్న ఆశలు!

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- సాగుకు పెట్టిన పెట్టుబడులు తడిసి మోపెడు
- ఆందోళనలో రైతులు

దోమకొండ, ఫిబ్రవరి19: భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. బోరుబావుల్లో నీరు తగ్గిపోయింది. బోరుబావులను నమ్ముకుని వరి పంటను సాగు చేసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జనవరిలో మొదటివారంలో వరి నాట్లు వేసిన రైతులు బోరుబావుల్లో నీరును నమ్ముకున వరి సాగుచేశారు. కానీ నాట్లు వేసి 45 రోజులు కాకముందే వరిపంట ఎండిపోతోంది. దోమకొండ మండలంలో దోమకొండ, గొట్టిముక్కుల, సంగమేశ్వర్, గ్రామాల్లోని కొందరు రైతులు సాగు చేసిన పంటకు నీరు అందడం లేదు. పంటలకు సరిపడా నీరు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దఎత్తున కేజీ వీల్స్ ట్రాక్టర్ కిరాయిలు, సూపర్‌మసాల, నాట్లు, పురుగు మందులు, కలుపుకుని ఇప్పటికే సాగు కోసం భారీగా ఖర్చు చేశారు. కానీ బోరు బావుల్లో నీరు తగ్గిపోవడంతో పంటలకు నీరు అందడం లేదని చెప్తున్నారు. మిగిలిన పంట కూడా చేతికి వస్తుందో లేదో అన్న బెంగతో రైతులు బిక్కుబిక్కు మంటు కాలం వెల్లదీస్తున్నారు. రాత్రింబవళ్లు వరి పంటకు నీరు పెట్టేందుకు కష్టాలు పడుతున్నారు. గత వర్షకాలంతో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండినప్పటికీ 40 రోజుల పాటు వర్షం కురియకపోవడంతో వాగులు సైతం రెండు, మూడు రోజులు ప్రవహించి వాగుల్లో నీరు నిల్వ లేకుండా పోవడం ఒక కారణం అని చెప్పకోవచ్చు.

పంట చేతికి రావాలని మొక్కులు

బోరు బావులను నమ్ముకుని రైతులు సాగుచేసిన వరి పంట కొంత వరకు వదిలిపెట్టారు. మిగిలిన పంటకు కూడా మరో రెండు నెలలకు పైగా నీరుపెట్టాలి. ఇప్పటికే కొన్ని బోరుబావులు నీరులేక ఎత్తేశాయి. మరో రెండు నెలల వరకు బోరు బావుల నుంచి నీరు వచ్చి పంట చేతికి రావాలని రైతులు మొక్కులు మొక్కుకుంటున్నారు.

అందరినోటా అదే మాట..

దోమకొండ, బీబీపేట, బిక్కనూర్ మండలాల్లోని రైతులు ఎక్కువగా బోరుబావుల ను నమ్ముకుని పంటలు సాగు చేస్తుంటారు. అయితే ఈ ప్రాంతాల్లో ఎలాంటి నీరు ప్రవాహం లేక చెరువు పారుకం లేక బోరుబావులపై ఆధారపడి పంటలను పండిస్తారు. ప్రస్తుతం ఫిబ్రవరి నెలలోనే ఎండలు ముదురుతుండడంతో పంటలు ఎండుతున్నాయని రైతులందరి నోట అదేమాట విన్పిస్తోంది. పంటలు చేతికి వస్తాయోలేదోనని, కొందరు రైతులు ఇప్పటికే నాటిన దాంట్లో సగం వరకు నీరందక వదిలిపెట్టామని చెప్తున్నారు. మిగిలిన కొంత పంట అయినా చేతికి వస్తుందో లేదోనని బెంగతో ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రైతులు వరి పంట వద్దనే ఉంటూ నీళ్ల పారుకం పెడుతున్నారు.

పెట్టుబడి వచ్చినా సంతోషమే..

సాగు చేసిన పంటకు పెట్టిన పెట్టుబడి వచ్చిన సంతోషమే అని రైతులు దిగులు చెందుతున్నారు. అందుకు పడరాని పాట్లు పడుతున్నారు. దోమకొండ మండలంలో కొంతమంది రైతులు తమ బోరుబావుల్లో మరికొన్ని ఫీట్లు వరకు పైపులను దించితే కొంత వరకైన నీరు పెరిగే ఆవకాశం ఉందేమోనని కొత్త పైపులను దించి చూస్తున్నారు. అయిన కూడా నీరు శాతం ఎక్కువగా రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.


ఎండిన పంటను చూస్తే గుండె తరుక్కుపోతోంది



- ముదాం రమేష్, రైతు గొట్టిమక్కుల

మూడు ఎకారాలలో వరి వేశా. నాటు వేసిన సమయంలో బోర్లలో నీరు బాగానే ఉంది. రోజురోజుకు బోరుబావుల నుంచి నీరు తగ్గుతూ పంటకు నీరు అందడంలేదు. పంట కూడా చేతికి వస్తుందో లేదో అనే భయంగా ఉంది. ఎండిన పంటను చూస్తే గుండె తరుక్కుపోతోంది. బోరులో మరో నాలుగు కొత్త పైపులను దించినా నీరు ఎక్కువ రావడం లేదు. సర్వే చేయించి ప్రభుత్వం సాయం అందజేయాలి.

పంట చేతికి వచ్చేవరకూ భయమే..



- రాయపల్లి సురేందర్‌రెడ్డి, రైతు

తొమ్మిది ఎకరాల వరకు వరి నాటు వేశాను. నాట్లు వేసిన సమయంలో బోరులో నీరు బాగా వచ్చేది. నీటికి సమస్యలేదు. ప్రస్తుతం బోరుబావుల్లో నీరు అడుగంటిపోవడంతో బోర్లలో నీరు తక్కువగా వస్తోంది. ఆ నీరు పంటకు సరిపోవడం లేదు.

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	Cinepolis సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC హృదయకమల - మహబూబాబాద్
SVC దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
SVC శ్రీ తిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
SVC విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
SVC వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తపాడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విక్టోరీ టవిప్లెక్స్ - మిర్యాలగూడ
పద్మ ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
SVC శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ


రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మనోజ్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్గి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ వేంకటేశ్వర - రేణుకాక్యాంప్

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | మహాలక్ష్మి 70 ఎంఎం -కొత్తపేట | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో



లింగంపేటలో మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి

విజయ సంకల్ప యాత్రను
విజయవంతం చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి

లింగంపేట, ఫిబ్రవరి 19: ఈనెల 20 నుంచి బీజేపీ సంకల్పయాత్ర చేవెళ్ల నుంచి ప్రారంభమవుతుందని, యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బాణాలలక్ష్మారెడ్డి కోరారు. లింగంపేట మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 17 స్థానాల్లో బీజేపీ 17 గెలుచుకుంటుందని, ధీమా వ్యక్తంచేశారు. బస్సు యాత్రకు కేంద్రమంత్రులతోపాటు ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులు, వస్తున్నారని ఆయన తెలియజేశారు. అయోధ్యలో శ్రీరామమందిర నిర్మాణం హిందువుల 500 ఏళ్ల కలను మోదీ నిజయం చేశారని అన్నారు. అయోధ్య శ్రీరాముని దర్శనం కోసం 21న కామారెడ్డి నుంచి అయోధ్యకు ప్రత్యేక రైలు వెళ్తతుందని, రామభక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బాపురెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మురళి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దత్తురాంలు, సాయిలులతో పాటు నాయకులు ఉన్నారు.

పన్నులు వసూలు చేయండి: ప్రత్యేకాధికారి

దోమకొండ, ఫిబ్రవరి 19: వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో, దోమకొండ గ్రామ ప్రత్యేకాధికారి తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం ఆయన దోమకొండ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడారు. వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని కార్యదర్శి సౌజన్యకు ఆదేశించారు. గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దాడానికి ప్రజలు సహకరించాలని, బయట చేత్త వేయకుండా ఉండాలన్నారు. ఎవరైన చెత్తను బయట వేస్తే వారికి జరిమానా విధించాలన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి19: కామారెడ్డి పట్టణకేంద్రంలోని హనుమాన్‌గల్లిలో నివాసం ఉండే దోశల గోపాల్ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడడంతో మేజిస్ట్రేట్ రెండురోజుల జైలుశిక్షను విధించినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపకూడదని, నడిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కుల బహిష్కరణపై
మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు

బీర్కూర్, ఫిబ్రవరి 19: కులపెద్దల మాట విననందుకు తమ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసి వేధింపులు చేయడంపై సోమవారం హైదరాబాద్‌లోని మానవ హక్కుల కమిషన్ అధికారులను కలిసి ఫిర్యాదు చేసినట్లు బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన బుడిమే సాయిలు తెలిపాడు. ఆస్తి పంపకాల విషయంలో కులపెద్దల మాట విననందుకు అందరూ కలిసి తమ కుటుంబాన్ని కులం నుంచి బహిష్కరించారని పేర్కొన్నాడు. దీనిపై అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. తమను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ యువజన విభాగం జిల్లాఅధ్యక్షుడు మహ్మద్‌ఇలియాస్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇలియాస్

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి19: కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇలియాస్ అన్నారు. సోమవారం జిల్లాయూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా వ్యవహరించాలి, పార్టీని ప్రజల్లోకి ఏవిధంగా తీసుకెళ్లాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్ముకున్న వారికి ఎప్పటికి అన్యాయం జరగదని అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీకి వెన్నెముక లాంటి వాడని కార్యకర్తలను ఎల్లప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. రాబోయే కాలంలో భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్‌కు పెద్దపీట వేసి ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మూర్తిగోపి, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్రయువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు మహ్మద్‌ఇసాక్‌షేరు, రాకేష్‌షెట్కార్, స్వామిగౌడ్, నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

గాంధారి, ఫిబ్రవరి19: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సతీష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హాజరవుతారని, లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులు తీసుకోవాలని పేర్కొన్నారు.

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

నసురుల్లాబాద్, ఫిబ్రవరి19: మండలలోని కాంశెట్టిపల్లి గ్రామ శ్మశాన వాటిక వద్ద సోమవారం పేకాటఆడుతున్న ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. పేకాట స్థావరం పై దాడి వద్ద నుంచి రూ.6,900 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందిం చాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై లావణ్య తెలిపారు.

మత్స్యకారులకు వృత్తినైపుణ్య పరీక్షలు

భిక్కనూరు, ఫిబ్రవరి 19: భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో అంతన్నగారి కుంట వద్ద తిమ్మాపూర్, లక్ష్మాపూర్, లక్ష్మీదేవునిపల్లి మత్స్యకార కుటుంబాలకు చెందిన వ్యక్తులకు మత్స్యసహకార సంఘాల సభ్యత్వాలు కల్పించుటకోసం వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. కా ర్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి వరదరెడ్డి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ నాగరాజు, సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ నరేష్, సహకారసంఘాల అధికారులు రమేష్, శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారులు శ్వేతా, సురేష్, మత్స్యకార నాయకులు శంకర్, శేఖర్, నర్సింలు పాల్గొన్నారు.



పరీక్షల్లో పాల్గొన్న మత్స్యకారులు



గాంధారిలో శివాజీ విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం



దోమకొండలో శోభాయాత్ర ప్రారంభిస్తున్న యువకులు



విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సద్గురు మహదేవ్ స్వామి

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

- జిల్లావ్యాప్తంగా వేడుకలు • పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు • ఆయా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, శోభాయాత్రలు

దోమకొండ, ఫిబ్రవరి19: మండలకేంద్రంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన వీధులగుండా ఛత్రపతి శివాజీ శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమ ంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, విండో చైర్మన్ నాగరాజురెడ్డి, అనంత్‌రెడ్డి, ఎంపీటీసీలు నిమ్మ శంకర్, కడారి రమేష్, కుంచాల శేఖర్, నల్లపు శ్రీనివాస్, గజవాడ శ్రీకాంత్, శ్రీనివాస్, ఛత్రపతి శివాజీ సేవాదళ్ సభ్యులున్నారు.

గాంధారి: మండలంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదెల్లి, గుడిమెట్, మాదవ్‌పల్లి, గాంధారితోపాటు పలు గ్రామాల్లో ఛత్రపతి విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం గుడిమెట్ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

- శివాజి మహరాజ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

బాన్సువాడటౌన్: హిందూ సామ్రాట్, మొఘల్ సామ్రాజ్యాన్ని అణిచివేసిన గొప్ప పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను ప్రభుత్వం పాఠ్యాంశాల్లో చేర్చాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూనేకర్ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాతబాన్సువాడలో శివాజీ మహారాజ్ 397వ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, అరుణ్, జంగిలిరాజు, నరసింహాచారి, శంకర్, సాయిలు, తదితరులున్నారు.

నసురుల్లాబాద్: మండలంలోని ఆయా గ్రామాలతోపాటు మండల కేంద్రంలో సోమవారం ఛత్రపతిశివాజీ జయంతి వేడుకలను యువకులు, భజరంగ్‌దళ్ యూత్ సభ్యులు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

- మండలకేంద్రంలో శోభాయాత్ర

భిక్కనూరు: మండలకేంద్రంతోపాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, శ్రీరామ దండు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో 44వ జాతీయ రహదారి పక్కన గల శివాజీ విగ్రహంతో పాటు ఆయాగ్రామాల్లో ఛత్రపతి శివాజి చిత్రపటాలకు పూలమాలలు వేసి పెద్దఎత్తున యువకులు జైభవానీ.. వీరశివాజి అంటూ నినాదాలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ కమాన్ నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహంతో డీజే సౌండ్స్ మధ్య గ్రా మంలోని ప్రధాన వీధులగుండా శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున బైక్‌ర్యాలీలు నిర్వహించారు. పోలీసులు భారీబందోబస్తు నిర్వహించారు. కార్యక్రమం లో అన్నిగ్రామాల యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బీర్కూర్: హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను సోమవారం బీర్కూర్ మండలవ్యాప్తంగా యువకులు ఘనంగా నిర్వహించారు. బీర్కూర్ మండలకేంద్రంలోని గాంధీచౌక్‌లో భజరంగ్‌దళ్ యూత్ సభ్యులు ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రామంలో భారీ శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని పలు గ్రామాల్లో ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమర్లబండ, ధర్మారావుపేట్, లింగంపల్లి, భూంపల్లి, పద్మాజీవాడి, ఉత్తునూర్ తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరించి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ యువసేనలు బైక్ ర్యాలీలు నిర్వహించారు.

- భిక్కనూరులో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

మండల కేంద్రంలోని ప్రకృతివనం వద్ద ఛత్రపతి శివాజి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు శ్రీరామ దండు ప్రతినిధులు సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజి విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతానికి పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రీరామ దండు సభ్యులు పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలో సోమవారం శివాజి విగ్రహం ఏర్పాటుకు సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి భూమిపూజ చేశారు. శివాజి జయంతి సందర్భంగా యువకులు శివాజి విగ్రహంతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లారం క్రాంతికుమార్, అరవింద్, అనిల్, మోహన్, రాజు, సందీప్, కృష్ణలతో పాటు మండలంలోని యువకులు ఉన్నారు.

నిజాంసాగర్: మండలంలోని మాగిలో పరమపూజ్య శ్రీగోపాల్ మహరాజ్ చేతులమీదుగా సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అమర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ అంజయ్య, గుర్రపు శ్రీనివాస్, సాయిలు, తదితరులున్నారు.

బీర్కూర్: హిందూధర్మం పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని గుడిమేట్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీసద్గురుమహాదేవ్ స్వామి పిలుపునిచ్చారు. సోమవారం బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో ఛత్రపతి శివాజి మహమహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. ఆ కుట్రల నుంచి మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో శివాజీ సేన యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం



భిక్కనూరులో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

బీర్కూర్, ఫిబ్రవరి 19: వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ రఘు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన బీర్కూర్ మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషల్‌ఆఫీసర్లు, గ్రామ పంచా యతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేది వేసవి కాలం, దీన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీరు సరఫరా విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైప్‌లు లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, తహసీల్దార్ లత, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, స్పెషల్ ఆఫీసర్లు, పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రతీఒక్కరికి సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

పిట్లం, ఫిబ్రవరి 19: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, అర్హులైన ప్రతీఒక్కరికి లబ్ధి చేకూరుస్తామని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావ్ అన్నారు. సోమవారం పిట్లం మార్కెట్ కమిటీ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్, కలెక్టర్ జితిష్ విపాటిల్ చేతుల మీదుగా అందజేశారు. ఆనంతరం సాంఘిక సంక్షేమశాఖ అధికారులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. జిల్లా వైద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించాలని అధికారులకు సూచించారు. ఛత్రపతి శివాజీ వేడుకలలో జుక్కల్ ఎమెల్యే లక్ష్మీకాంతారావ్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పాల్గొన్నారు. పిట్లంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి విగ్రహ ఆవిష్కరణలో జుక్కల్ ఎమెల్యే లక్ష్మీకాంతారావ్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఛత్రపతి శివాజీ సంఘం సభ్యులు కలిసి ఆవిష్కరించారు. ఛత్రపతిశివాజి మహరాజ్ సేవలను ఎమ్మెల్యే కొనియాడరు.

సదాశివనగర్ తహసీల్దార్‌గా గంగాసాగర్

సదాశివనగర్, ఫిబ్రవరి19: సదాశివనగర్ నూతన తహసీల్దార్‌గా గంగాసాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన హిమబిందు జుక్కల్ మండలానికి బదిలీపై వెళ్లగా జుక్కల్‌లో తహసీల్దార్‌గా పనిచేసిన గంగాసాగర్ సదాశివనగర్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

ఎక్స్ రోడ్డు వద్ద చలి వేంద్రం ప్రారంభం

నసురుల్లాబాద్, ఫిబ్రవరి19: బొమ్మన్‌దేవ్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఎస్సై లావణ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన బొమ్మన్‌దేవ్‌పల్లి యువకులు, సనాతనధర్మం కమిటీ వారికి గ్రామస్థులను ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సున్నం సాయిలు, యువకులు రూపేష్, ప్రశాంత్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో వీవోఏలకు శిక్షణ

నిజాంసాగర్, ఫిబ్రవరి19: మండలకేంద్రంలో సోమవారం స్త్రీశక్తి భవనంలో నిజాంసాగర్, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన వీవోఏలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమం డీపీఎంవకుల పాల్గొని పలు అంశాలపై వివరించారు. సంఘం సభ్యులకు రుణాలు ఇవ్వడం, రికవరీ చేయడం, ఖాతాల నిర్వహణపై అవగాహన కల్పించారు. సభ్యుల వివరాలను ఆన్‌లైన్ నమోదు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎంలు రాజేందర్,రాం నారాయణగౌడ్, సీసీలు, వీవోఏలు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రక్తదానం ఎంతో గొప్పది: కలెక్టర్

బిచ్కుంద, ఫిబ్రవరి 19: రక్తదాన ఎంతో గొప్పదని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నరేంద్రమహరాజ్ శిష్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వందమందికి పైగా రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరం ఉంటుందని, ప్రమాదంలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు శిబిరాల ద్వారా స్వీకరించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది రెడ్‌క్రాస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కేవైసీ నమోదుపై అవగాహన

నిజాంసాగర్, ఫిబ్రవరి 19: రైతులు ఈ కేవైసీ అప్‌డేట్ చేసుకోని వారు చాలామంది ఉన్నారని, వారంతా ఈ కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని ఏఈవో మధు సూచించారు. సోమవారం మహ్మద్‌నగర్ మండలంలోని తున్కిపల్లి గ్రామంలో పలువురు రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఈ కేవైసీ నమోదు ప్రక్రియను కొనసాగించారు. మగ్దుంపూర్ క్లస్టర్ పరిధిలో 28 మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉందని సూచించారు.



నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నర్సరీల్లో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వద్దు

నిజాంసాగర్, ఫిబ్రవరి19: మహ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి, నర్వ గ్రామాల్లో నర్సరీల్లో మొక్కల పెంపకం తీరును సోమవారం ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. నర్సరీలలో చేపట్టిన మొక్కల పెంపకం పట్ల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు శ్రద్ధ కనబర్చాలని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీటిని అందించాలని, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా చేసుకోవాలన్నారు. గడ్డిమొక్కలు పెరుగకుండా చూసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సదాశివనగర్, ఫిబ్రవరి 19: మండలంలోని కుప్రియల్ శివారులోని జాతీయ రహదారి 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. గాంధారి మండలం చిన్నపొతంగల్ గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ (27) సొంత పనుల నిమిత్తం బైకుపై కామారెడ్డికి వచ్చి తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. అతివేగంగా వాహనం నడపడంతో డివైడర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19: కామారెడ్డి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా సుజాత నియామకం కావడంతో ఆమెను సోమవారం కాంగ్రెస్ కౌన్సిలర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆయా వార్డులలో పనులను వేగిరంగా చేయించేందుకు తోడ్పాటును అందించాలని కోరామన్నారు. అదేవిధంగా వైస్‌చైర్‌పర్సన్ ఇందుప్రియను మర్యాదపూర్వకంగా కమిషనర్ సుజాత కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఉరుదోండ రవి, సుగుణ, మామిండ్ల రమేష్, రవీందర్ గౌడ్, రవి, రాజు, ప్రసాద్, రవి, శ్రీనివాస్, మహేష్, అంజద్, తదితరులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



నూతన కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

ప్రియా 35	రాజధాని ఫైల్స్
దర్శన్	హనుమాన్
శాంతి	ఊరుపేరు భైరవకోన
ప్రియా 70	ఈగల్

బాన్సువాడ

వెంకటేశ్వర	లాల్ సలామ్
మహేశ్వరి	ఊరుపేరు భైరవకోన

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	100	170	190
వెన్‌కాబ్(కిలో)	100	180	200

